సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 25, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**– రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి**

**నల్గొండ జిల్లా బ్యూరో**

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో న ల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మాణంలో ఉన్న థర్మర్ పవర్ ప్రాజెక్ట్‌ను సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందుగా థర్మల్ పవర్ స్టేషన్లో స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, అధికారులు, కాంగ్రెస్ నేత లు మంత్రుల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రాజెక్ట్ పురోగతిపై చక్కటి ప్రజెంటేషన్ ఇచ్చినందుకు డిప్యూటీ సీఎం అధికారులను అభినందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుతం మంత్రులుగా ఉన్న ఉత్తమ్ కుమారా రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు ఈ ప్రాజెక్ట్‌లపై పూర్తి అవగాహన ఉందని గతంలో వీరిద్దరూ ఎంపీలుగా ఉన్న క్రమంలో ప్రాజెక్ట్ పురోగతికి కృషిచేశారన్నారు. ప్రాజెక్ట్ పూర్తికి ఇద్దరు మంత్రుల సంపూర్ణ సహకారం తీసుకోవాలని అధికారులన ఆదేశించారు. ఇప్పటికే రెండుసార్లు ప్రాజెక్ట్ అంచనా వ్యయాలు పెంచడంతో బడ్జెట్ భారీగా పెరిగిందని ఫలితంగా రాష్ట్ర ఖజానాకు భారంగా మారిందని, ప్రజలకు ఆందోళన కలుగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయకపోతే మోయలేని భారంగా మారుతుందన్నారు. అందుకే పెండింగ్ ప్రాజెక్ట్‌లపై దృష్టి పెట్టాం, ఈ క్రమంలోనే థర్మల్ పవర్‌స్టేషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. ప్రాజెక్ట్ ద్వారా స్థానికంగా ఉన్న స్కిల్డ్, అన్‌స్కిల్డ్ అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ఆలోచన చేయాలన్నారు. ప్రాజె క్ట్ పూర్తికి ప్రభుత్వం తరుపునా ఎల్లవేళలా సహకారం ఉంటుందన్నారు. మారుతున్న కాలంలో సోలార్, హైడ్రో, విండ్‌ఎనర్జీ వంటి గ్రీన్ ఎనర్జీ రంగాలు మిగతా 2లో





# ఖాళీస్థలం కనిపిస్తే కబ్జా

**– రాత్రికి రాత్రే వెలుస్తున్న నిర్మాణాలు – విలువైన ప్రభుత్వ స్థలాలు హాంఫట్**

**– 100 గజాల స్థలం లేక సామాన్యుల విలవిల – మంత్రి ఉత్తమ్ కాపాడాలంటున్న ప్రజలు**






కోదాడ, మేజర్ న్యూస్ : లక్ష్మీపురం ఇందిరమ్మ కాలనీలో ఆక్రమణల పర్వం కొనసాగుతున్నది. ఖాళీస్థలం కనిపిస్తే కబ్జా చేయడం, రాత్రికి రాత్రే స్థలం చుట్టూ ప్రీక్యాస్ట్ వాల్స్, ఐరన్ రూఫింగ్‌తో షెడ్లు నిర్మించి తమ గుప్పిట్లోకి తీసుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పట్లో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకొని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పక్కా ఇళ్ళు కట్టించే నిమిత్తం 2007లో సుమారు 56 ఎకరాలతో రాష్ట్రంలోనే పెద్దదైన లక్ష్మీపురం ఇందిరమ్మ ఆదర్శ కాలనీ పేరుతో లే-అవుట్ చేయించారు. లే-అవుట్ చేసి కొన్ని ప్లాట్లను అర్హులకు కేటాయించారు. కొంత స్థలాన్ని సామాజిక అవసరాల కోసం అనగా కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, పార్క్, విద్యుత్ సబ్-స్టేషన్ ఇతరత్రా అవసరాల కోసం ఖాళీగా ఉంచారు. లబ్దిదారులకు కేటాయించబడిన ప్లాట్లలో కొంత మంది ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని ఇళ్ళ నిర్మాణం చేపట్టి అందులో నివాసం ఉంటున్నారు. కొంత మంది లబ్దిదారులు ఆర్థిక సమస్యల కారణంగా ఇళ్ళ నిర్మాణం చేపట్టకుండా ఖాళీగా ఉంచారు. కాలక్రమంలో భూముల ధరలకు రెక్కలు రావడంతో కబ్జాదారులకు చేతినిండా పని దొరికినట్లయింది. విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు తమదైన శైలిలో సినిమా సెట్టింగ్స్ మాదిరిగా రాత్రికి రాత్రే స్థలం చుట్టూ ప్రీక్యాస్ట్ వాల్స్ నిర్మించి, ఐరన్ రూఫింగ్‌తో షెడ్లు నిర్మించి స్థలాన్ని తమ గుప్పిట్లోకి తీసుకుంటున్నారు. మరికొంత మంది చోటామోటా ఆక్రమణదారులు బేస్మెంట్ లెవల్‌లో ఆగిపోయిన స్థలం తమదే అంటూ ఏవో పత్రాలు చూపించి, అమయాకులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఒకే స్థలం అగ్రిమెంట్ల ద్వారా చేతులు మారుతుండడంతో అది అసలు ఎవరి స్థలము, ఎవరికి కేటాయించారు, ఎవరి స్వాధీనములో ఉన్నదో అర్థం కాని పరిస్థితి. సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని, ఇంకా లే-అవుట్ చేయకుండా మిగిలిఉన్న భూమికి అక్రమార్కులు పత్రాలు సృష్టించి, రిజిస్ట్రేషన్లు చేయించి, దస్తావేజుల ద్వారా అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. మరో వైపు పరిసర ప్రాంత రైతులు కూడా ప్రభుత్వ స్థలాన్ని ట్రాక్టర్లతో దున్నించి సాగుచేసుకుంటున్నారు. ఏది ప్రభుత్వ భూమి, ఏది పట్టా భూమి తెలియని పరిస్థితి నెలకొన్నది. మిగతా 2లో

# పది సంవత్సరాలు పట్టించుకోక కూలీలుగా మారాం...

**మా పంటలను కాపాడండి మమ్మల్ని ఆదుకోండి...**

**ఎత్తిపోతల పథకాలను ప్రారంభించాలని రైతుల వేడుకోలు**

**లిఫ్టులను పునరుద్ధరించి సాగునీరు అందించి రైతులను ఆదుకుంటా...**

**నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**




మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెరువు మండలం నక్కగూడెం ఎత్తిపోథల పథకానికి శంకుస్థాపన చేసి వస్తున్న మంత్రులు కిష్టాపురం గ్రామ రైతు చీమలమఱ్ర గోవిందరెడ్డి మిర్చి తోటలో మిర్చి ఏరుతున్న కూలీల వద్దకు మంత్రులు వెళ్లి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా కిష్టాపురం మహిళలు తమ పొలాలకు నీరందక పంటలు లేక 10 సంవత్సరాలుగా కూలీలులగా జీవనం వెల్లబుచ్చుతున్నామని మాకు ఎత్తిపోతల పథకం ప్రారంభించి మరల తమ పొలాలలో పంటలు వేసుకునే విధంగా చాడాలని మంత్రులను వారు వేడుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఎత్తిపోతల పథకాలను ప్రారంభిస్తానని మారుమూల గిరిజన రైతులందరికి ఎత్తిపోతల పథకాలను ప్రారంభించి సాగునీరు అందిస్తానని దానిలో భాగంగా నక్కగూడెం ఎత్తిపోతల పథకాన్ని మిగతా 2లో

# మొలకచర్లలో స్వపరిపాలన దినోత్సవం

## - ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్

అడవిదేవులపల్లి మేజర్ న్యూస్‌: విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ ప్రాథమికోన్నత పాఠశాల మొలకచర్ల యందు ఈ రోజు విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం వేడుకల అత్యంత ఆనందకరమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, రాజకీయనాయకులుగా, వివిధ రకాల పాత్రలను పోషించటం జరిగింది. నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా అధిగమించి, పరిష్కారం చేయాలి అనే స్ఫూర్తిదాయకమైన పాత్రలను పోషించి మెప్పించారు. ప్రధానోపాధ్యాయులుగా నేనావత్ సురేష్, మండల విద్యాధికారిగా బొల్లంపలి సన్ని, జిల్లా విద్యాధికారిగా కుర్ర శ్రీను, జిల్లా కలెక్టర్‌గా రావులపాటి ఆకాంక్ష, ఎమ్మెల్యేగా సపావత్ యువరాజ్, విద్యాశాఖ మంత్రిగా బొల్లంపల్లి హిమబిందు, పార్లమెంట్ సభ్యులుగా పాతలోతు విష్ణు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా 20 మంది విద్యార్థులు పాత్రలు పోషించి మెప్పించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గుర్రం



గోపి, రమాదేవి, విజయలక్ష్మీ, లక్ష్మీప్రసన్న, ప్రదీప్, కృష్ణయ్య, వీరేశ్, సునిత, అటెండర్ ఏసు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, సిబ్బంది ఆంజనేయులు, అంజమ్మ, సువార్త తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న శ్రీ పార్వతీ సమేత సదాశివ స్వామి వారి 9వ వార్షికోత్సవం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని శ్రీ పార్వతీ సమేత సదాశివ స్వామి వారి 9వ వార్షికోత్సవం ఈనెల 27 నిర్వహిస్తున్నట్లు. ఆలయం అను వంశీక అర్చకులు మామిళ్ళపల్లి నటరాజు శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 27 తేదీ మంగళవారం ఉదయం 6 గంటలకు వేదస్వస్తి, స్వామి వారికి నిత్యపూజలు,గోపూజ, గణపతి పూజ,పుణ్యాహవాచనం, పంచామృత రుద్రా పూర్వక అభిషేకం, లక్ష్మీ గణపతి, నవగ్రహ, రుద్రహవనము, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఆయన అన్నారు.మంగళవారం సాయంత్రం 6:30 నిమిషాలకు, శ్రీ పార్వతీ సమేత సదాశివ స్వామి కళ్యాణోత్సవం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పార్వతీ సమేత సదాశివ స్వామి వార్షికోత్సవంను విజయవంతం చేయాలని, మామిళ్ళపల్లి నటరాజ్ తెలిపారు.

# కోదాడ పీఏసీఎస్ ఇన్‌చార్జీ చైర్మన్‌గా బుడిగం నరేష్





కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : కోదాడ పీఏసీఎస్ ఇన్‌చార్జీ చైర్మన్‌గా బుడిగం నరేష్‌ను నియమిస్తూ జిల్లా సహకార అధికారి పద్మ ఉత్తర్వులు జారీచేశారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో సమావేశం అనంతరం ఇన్‌చార్జీగా చైర్మన్‌గా నరేష్ భాద్యతలు చేపట్టారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, గుండపునేని ప్రభాకర్, కమతం వెంకటయ్య, శ్రీనివాస్, పార్వతి, వెంకటేశ్వర్లు, గోట్ర, శ్రీనివాసరావు, సీతారామయ్య, చంద్రమౌళి, బాబు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు

## హుజూర్‌నగర్ క్రైస్తవ సమాజానికి రూ. 50 లక్షలు కేటాయింపు

## బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి.ఏసయ్య ఆధ్వర్యంలో ప్రార్థనలు




కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : హుజూర్‌నగర్ క్రైస్తవ సమాజానికి రూ. 50 లక్షలు కేటాయించినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నయానగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 40 రోజుల ఉపవాస దీక్షల్లో భాగంగా 10వ రోజుఱ జరిగిన ప్రార్థనల్లో మంత్రి ఉత్తమ్ దంపతుల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. పట్టణంలో క్రైస్తవుల కోసం సమాధుల స్థలం, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కేటాయించాలని కోరారు. సంఘ భక్తులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

విస్తృతంగా పెరుగుతున్నాయన్నారు. అవి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేలోపు యాదాద్రి థర్మల్ పవర్ పవర్ పనులు పూర్తి కావాలన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు 24/7 తనతోపాటు సీనియర్ మంత్రులు, అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రాజెక్ట్ పనుల్లో నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు కనిపిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ప్రాజెక్ట్ పురోగతి పనుల గురించి ప్రశ్నించగా ఏడాది సెప్టెంబర్‌లో రెండు యూనిట్ల ద్వారా 1600 మెగావాట్ల విద్యుత్ పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేస్తామని, మార్చి 2025 నాటికి మొత్తం 5 యూనిట్ల ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి తెస్తామని వివరించారు. ప్రాజెక్ట్ ద్వారా వచ్చే కాలుష్యం, కలుషిత నీరు మూలంగా స్థానికులకు ఎదురయ్యే ఇబ్బందులు వాటి పరిష్కారానికి తీసుకునే మార్గాల గురించి డిప్యూటీ సీఎం ఆరాతీశారు. స్థానికంగా ప్రాజెక్ట్ నిర్మాణానికి తీసుకున్న రుణాలు వాటి వడ్డీ రేట్ల గురించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. కమర్షియల్ బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ రేటు ఉంటే దానిని తగ్గించాలని కోరే అవకాశం ఉందని ఎంపీగా పనిచేసిన సమయంలో తనకు ఆ అనుభవం ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్ట్ పనులు నిలిచి ఇతర రాష్ట్రాల కార్మికులు స్వస్థలానికి వెళ్లిపోయిన విషయాన్ని వివరించారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఎన్ని క్వార్టర్స్ ఉన్నాయి, ప్రాజెక్ట్ వినియోగంలోకి వచ్చేనరికి ఎన్ని క్వార్టర్స్ నిర్మిస్తారు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, సబ్ కాంట్రాక్టులు, ఇతర చిన్న చిన్న పనుల్లో స్థానికులకే అవకాశం కల్పించడం ద్వారా చేయూత నివ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను కోరారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ సీఎండి సయ్యద్ అలీ రిజ్వీ, ట్రాన్స్కో డైరెక్టర్ అజయ్, పవర్ ప్లాంట్ సి.ఈ. సమ్మయ్య, నల్గొండ జిల్లా కలెక్టర్ హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీస్థలం కనిపిస్తే కబ్జా

(మొదటిపేజీ తరువాయి)

ఏదైనా సంఘటన జరిగినప్పుడు అధికారులు వచ్చి హడావుడి చేయడం, వెనుతిరిగి వెళ్లడం అలవాటుగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈవిధంగా అక్రమార్కుల దందా కొనసాగుతుండగా సామాన్యుడు ఒక 100 గజాల స్థలంలో ఇల్లు నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి స్పందించి ప్రభుత్వ స్థలం సర్వే చేయించి, ఖాళీస్థలాన్ని లే-అవుట్ చేసి ఇళ్లస్థలాలను అర్హులైన పేదలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆక్రమిస్తే చర్యలు, ఆర్డీఓ సూర్యనారాయణ**

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే నోటీసులు ఇస్తాం. ఆక్రమణదారుల పై చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు.

# పది సంవత్సరాలు పట్టించుకోక కూలీలుగా మారాం

(మొదటిపేజీ తరువాయి)

35 కోట్ల రూపాయలతో పునరుద్ధరణ పనులు చేపట్టడానికి శంకుస్థాపన చేయడం జరిగిందని మంత్రి రైతులకు, మహిళా కూలీలకు తెలిపారు. 3200 ఎకరాలకు సాగునీరు అందిస్తానని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మహిళా కూలీలతో మాట్లాడుతూ మీరు డ్వాక్రా సంఘంలో ఉన్నారా అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్ని డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిచనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మళ్లీ వచ్చినందుకు ఆనందంగా ఉందని మహిళలను రైతులను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తోడ్పడాలని వారు కోరారు. మిగిలిన అందరూ ఆనందంగా వారికి తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. అక్కడి నుండి మంత్రులు 400 కోట్లతో నిర్మించనున్న వేరే ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లారు.

## సిరందాసు రవి - లలిత పెళ్లి రోజు సందర్భంగా

# సోలిడార్ బదిరుల ఆశ్రమ పాఠశాల అన్నదానం




కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని జోగ్య తండ వద్ద ఉన్న సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాలలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు సిరందాసు రవి లలిత దంపతుల 24వ పెళ్లి రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి సిరందాసు రవి లలిత దంపతులు కేక్ కట్ చేశారు. విద్యార్థులు రవి లలిత దంపతులకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు బొకేలు ఇచ్చి, పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎరుకొండ చంద్రయ్య, సైదా తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల రూపాలయ సిసి రోడ్డు పనులు ప్రారంభం



తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ః మండలంలోని కొంపల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మండల వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్, రాజవరం ఎంపిటిసి నెమలి శ్రీధర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు గాలి చంద్రకళ, గ్రామపార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, సైదయ్య, సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉద్యమకారుడు దొడ్డమోని చంద్రం యాదవ్ మృతి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దొడ్డమోని చంద్రం యాదవ్ (47)శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు గుండె దగ్గర నొప్పి వస్తుందని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆయన కన్నుమూశారు. ఆయన పార్దేవ దేహానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి  నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డిమోని చంద్రం యాదవ్ మృతి పార్టీకి తీరని లోటు అని, వారి సేవలు మరువలేనివని అన్నారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, బిఆర్ఎస్ మండలం పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మరియు నాయకులు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలకు గాయాలు

మునగాల,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని పెట్రోల్ బంక్ శివారుల్లో రోడ్డు ప్రమాదం లో భార్య భర్తలకు గాయాలు అయిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల కు చెందిన షేక్ సైదా, షాహిదా దంపతులు ద్వి చక్రవాహనం పై కోదాడ వెళుతుండగా విజయావాడ వైపు వెళ్ళుతున్న లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది.ఈఘటన లో గాయాలైన దంపతులను మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.కాగా లారీ డ్రైవర్ బరఖ త్ గూడేం అండర్ పాస్ వద్ద లారీ నిలిపి పరారైనట్లు స్థానికులు తెలిపారు.

# శ్రీహిందూ కళాశాలలో విద్యార్థుల విడ్కోలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీహిందూ జూనియర్ కళాశాల విద్యార్థుల విడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విభగ్ శరిరక్ ప్రముఖ్  భేతి కన్నయ్య విచ్చేసి మాట్లాడారు విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్యసించిన దేశం గర్వించదగ్గ భారత పౌరులుగా కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు చేవాలని, ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీహందూ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండేందుకు జూనియర్ డిగ్రీ కళాశాలను స్థాపించాన్నని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేపూరి సతీష్ కుమార్, రవీందర్ రావు, శ్రీదేవి, శ్రీనివాస్ చారి, లింగస్వామి, మాధవి, రేష్మ,సుజత, సునీల్, నవీన్, వెంకటేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా

# శ్రీ మహమ్మాయి దేవి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారము శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రుద్రాభిషేకం పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భక్తులు మహిళలు హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ మరియు చైర్మన్ చేపూరి రామ్మోహన్ చారి, ఆలయ ధర్మకర్త కోశాధికారి నందిగామ కిష్టయ్య చారి, ఉత్సవ కమిటీ సభ్యులు నందిగామ కృష్ణమాచారి, నందిగామ రాఘవేంద్ర చారి, ఎర్రోజు స్వామి చారి, దేవరకొండ ఆనంద్ చారి, కిష్టోజు ప్రభాకర్ చారి, నందిగామ రామకృష్ణ చారి, నందిగామ రవి చారి, ఎర్రోజు మహేష్, నందిగామ శ్రీశైలం చారి, బాలా చారి, నందిగామ విగ్నేశ్వర, ఎర్రోజు బాలయ్య చారి, నందిగామ ఉపేందర్ చారి, రమేష్ చారి, గుంటోజు మహేష్ చారి, గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి కళ్యాణం ఉత్సవ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం  భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 30,63,104.

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ ః ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో ”రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలువుతున్నా.

# సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాశీంపేట శ్రీ దత్తాత్రేయ మందిరంలో అనఘాష్టమి వ్రతం

## అనఘాష్టమి వ్రతం ఎంతో పవిత్రమైనది ప్రతి పౌర్ణమి రోజున అన్నప్రసాద వితరణ

## శ్రీ దత్తాత్రేయ మందిర అభివృద్ధికి భక్తులు సహకరించండి



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః అనఘాష్టమి వ్రతం ఎంతో పవిత్రమైనదని శ్రీ దత్తాత్రేయ మందిర నిర్వాహకులు రేగట్టి లింగయ్య తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాశీంపేటలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మందిరంలో అనఘాష్టమి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూలోకంలో శ్రీ మహావిష్ణువు అంశయైన శ్రీ దత్తాత్రేయ స్వామి స్వయంగా ఆచరించిన పవిత్రమైన వ్రతం అనఘష్టమి వ్రతం అని అన్నారు. ఈ వ్రతం ఆచరించడం వల్ల తెలియక చేసిన పాపాలు తొలగిపోవడమే కాకుండా సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు. వివాహం కానివారు, సంతానం లేనివారు, గురుబలం లేనివారు ఈ వ్రతం చేయడం ద్వారా శుభాలు కలుగుతాయన్నారు. దేవాలయలంలో ప్రహరీ గోడ, గ్రానైట్ బండలతో పాటు భక్తులకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నందున భక్తులు విరాళములు అందించి సహకరించాలని కోరారు. అంతేకాకుండా మందిరంలో మహి మానిత్వమైన పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహాన్ని కూడా నెలకొల్పినట్లు భక్తులు స్వామివారిని దర్శించుకొని తరించాలన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దత్తాత్రేయ భక్త బృందం నీరుడు వెంకటరత్నం, నీలం వెంకట రాములు, ఐతరాజు లింగయ్య, చిరుపంగి సహదేవ్, రెగట్టి వెంకటేశ్వర్లు, జాదవ్ సురేష్, పర్వతం వెంరటేశ్వర్లు, ముత్యం శివ, మొర్తాల లింగమ్మ, నీరుడు రాజ్యం పొదిల వెంకమ్మ, కంచర్ల నాగేశ్వర్‌రావు, సంధ్య, బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనుముల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన



హాలియా, మేజర్‌న్యూస్ : శనివారం అనుముల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జె చంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఈరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, పరిపాలకులుగా వివిధ హెూదాల్లో ఎలాగైతే వ్యవహరించారో అదేవిధంగా నిజజీవితంలో కూడా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా తోకల గంగోత్రి, ఎమ్మెల్యేగా అల్లి రోహిత్, ఎమ్మెల్సీగా చినాల శ్రావ్య, జిల్లా కలెక్టర్‌గా అందుగుల అక్షయ, డీఈవోగా బ్యాల, మండల విద్యాధికారిగా పాల్వాయి పూజిత, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా జశ్వంత్, ప్రధానోపాధ్యాయులుగా టి.బిందు శ్రీ, ఇతర విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించడం జరిగింది. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు అధికారులకు ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్యానాథ్, నిమ్మల నిర్మల దేవి, మన్నెం వెంకటేశ్వర్లు, మంచికంటి మధుసూధన్, కంచర్ల రజిత, కట్టెబోయిన సౌజన్య, తూటిపల్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఘనంగా మాఘపౌర్ణమి

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః శ్రీ సుదర్శన సహిత లక్ష్మీ నరసింహ హోమం శ్రీమాన్ చెరుకుపల్లి కిరణ్ కుమారచార్యులు, శ్రీకరాచార్యులు మరియు ఆలయ అర్చకులు శ్రీమాన్ కృష్ణమాచారుల వారి ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉండ్రుగొండ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో శనివారం చాలా వైభవంగా మరియు శాస్త్రోక్తంగా జరిగినది. సుమారు 12 మంది దంపతులు సూర్యపేట నుంచే గాకుండా హైదరాబాదు, మిర్యాలగూడ, కోదాడల నుంచి గూడా అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనినారు. కమిటీ కోశాధికారి పెరుగుతున్న భక్తుల సౌకర్యార్థం యాగశాల విస్తరణ మరియు చక్రస్నాన నిర్వహణ నిమిత్తం మినికోనేరుల నిర్మాణముల కొరకు భక్తులను అధిక మొత్తములో విరాళములు ఇవ్వవలసినదిగా కోరినారు. పూర్ణాహుతి తరువాత భక్తులకు తీర్థప్రసదాదములు పంచినారు. విచ్చేసిన భక్తులందరికి అన్న ప్రసాదవితరణ జరిగినది. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని విచ్చేసిన భక్తులకు వివిధ సేవలు అందించినారు.



# జర్నలిస్ట్ శంకర్ పై దాడి అమానుషం, క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## సీనియర్ జర్నలిస్ట్ కీర్తి ఎలమంచయ్య



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ శంకర్ పై దాడి అమానుషమని పెన్‌పహాడ్ మండల సీనియర్ జర్నలిస్టు కీర్తి ఎలమంచయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కొరకు కృషి చేయనప్పటికీ, ప్రజల సమస్యలను తమదైన శైలిలో పరిష్కరిస్తున్న తరుణంలో కొందరు గుండాలు కావాలని బెదిరింపులకు గురి చేస్తూ, శంకర్ జర్నలిస్టుపై దాడి చేయడం హేయమైన చర్య దీన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులు జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దాడి చేసిన దుండగులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# కళ్యాణాలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

## లబ్ధిదారులు దళారులను నమ్మొద్దు ఇది ప్రజా ప్రభుత్వము, ప్రజల ప్రభుత్వం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలో 8 గ్రామాలకు చెందిన 50 కళ్యాణాలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నాదని తెలిపారు. కళ్యాణాలక్ష్మి క్రింద 100116తో పాటు తులం బంగారం త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం లబ్దిదారులకు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను విడతల వారిగా అన్నింటిని త్వరలో పూర్తి చేస్తారని తెలిపారు. మహాలక్ష్మి ఉచిత బస్ ప్రారంభమైనది. త్వరలో 500 రూపాయలకు గ్యాస్, గృహాలక్ష్మి 200 యూనిట్ల వరకు కరంటు ప్రీ ప్రారంభమౌతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, ఎంఆర్‌ఓ శంషొద్దీన్, ఎంపిడిఓ సుజాత, డిప్యూటీ తహిసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, కురుమేడు ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవ రెడ్డి, ముచ్చర్ల యాదగిరి, కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, తక్కలపల్లి నర్సిరెడ్డి, ఎరుకలి సైదమ్మ వెంకటయ్య గౌడ్, హరి నాయక్, లింగంపల్లి వెంకటయ్య, సలీమ్, జాంగిర్ జె.శ్రీను, జంగయ్య, నర్సింహ రెడ్డి, వెంకటయ్య, అంగిరేకుల గోవర్ధన్, జగదీష్, రవి, తీదేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్, ఈడమోని శీనివాస్ యాదవ్, దాసరి మారయ్య, కొరివి యాదగిరి, మర్రు మీనా రావు, కల్లు శ్రీను, రాములు, గునమోని కొండల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలు

## చివరి రోజు పోటెత్తిన జనము ఉరుసుకు పలువురు ప్రముఖుల హాజరు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీకే మల్లెపల్లి గ్రామంలోని హజ్రత్ అబ్బాస్ దర్గా ఉరుసు ఉత్సవాలు ముగిసినవి. చివరి రోజు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు యువ నాయకులు గుత్త. అమిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ నాయకురాలు మాజీ మంత్రి కొండ్రు పుష్పలీల, అదేవిధంగా పోలీస్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సుమారు 50 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు దర్గా కమిటీ చైర్మన్ కె.వి.రమేష్ రాజు, దర్గా ముత్తావలి చాంద్ పాషా తెలిపారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు దర్గా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్వర్గీయ లతీఫ్ కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, యూసుఫ్ పాషా, పలువురు కమిటీ సభ్యులు ఉన్నారు. ప్రతి సంవత్సరం దర్గాకు వచ్చే భక్తులు కొండపైనున్న మక్క మహేశ్వర స్వామిని కూడా దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు.

# పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న పలువురు ప్రముఖులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం సాయి సుమంగళి గార్డెన్స్‌లో జరిగిన విలేకరి వనమాల వెంకటేష్ – మాధవి పుత్రిక చైత్ర మొదటి పుట్టిన రోజు వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరటి మల్లేష్, తిరుమణి పాపయ్య, బాదేపల్లి నిరంజన్, వీరమల్ల వెంకటయ్య, జూలూరు శ్రీధర్, గంటెల ఆంజనేయులు, ఆరెకంటి రాధాకృష్ణ, సిమర్ల కృష్ణ యాదవ్, మునగాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం జరిగిన చింతపల్లి విలేకరి వనమాల వెంకటేష్ కూతురు జన్మదిన



కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. చింతపల్లి మండల నాయకులు, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, చింతపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః శ్రీశ్రీశ్రీ అలమేల్ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా శనివారం మండల పరిధిలోని బండమీది చందుపట్ల గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామికి శతఘుటభిషేకం నిర్వహించారు. అగ్ని ప్రతిష్ట, హోమం, గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ముద్దా వెంకన్న, గాయం చంద్రశేఖర్ రెడ్డి, శంకరమద్ది రాకేష్‌రెడ్డి, పొనుగోటి కొండల్‌రావు, రమేష్



రావు, హరికృష్ణ,, చింతమళ్ల రమేష్, మాజీ ఎంపిపీ ధరావత్ వీరన్న నాయక్, వెన్న మధుకర్‌రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులను నిర్బంధించిన పాఠశాల యజమాన్యం పై

# క్రిమినల్ కేసు నమోదు చేసి గుర్తింపును రద్దు చేయాలి

### – ఇండిపెండెంట్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు రవితేజ



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థులను నిర్బంధించిన పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి అని ఇండిపెండెంట్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు రవితేజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం సాయంత్రం స్థానిక కైరళి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అధిక ఫీజు కోసం అభం శుభం తెలియని ఇద్దరు విద్యార్థులను తరగతి గదిలో రాత్రి 7:30 గంటల వరకు నిర్బంధించడం పట్ల ఆయన మండిపడ్డారు. అంతే కాకుండా విద్యార్థుల తల్లి పిల్లల కోసం పాఠశాలకు వెళ్తే ఆమెపై కూడా దౌర్జన్యం చేస్తూ నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడుతూ చేయి చేసుకున్న కైరళి ప్రైవేట్ స్కూల్ యజమాన్యంపై చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే మండల, జిల్లా అధికారులు స్పందించి పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకొని అన్నారు. లేనియెడల చర్యలు తీసుకునే వరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

# సందే దేవ సహాయం మృతి బాధాకరం

### – మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ మేజర్‌న్యూస్ ః దేవరకొండ పట్టణానికి చెందిన సందే దేవసహాయం మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో దేవసహాయం మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జెడ్పిటిసి సలహాదారుడు మారుపాకుల నరేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య అరేకంటి రాములు, రమావత్ తులసిరాం, వాడిత్య బాలు ఉన్నారు.

# వెల్లంకి ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో శనివారం వార్షికోత్సవం నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా మాక్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ కూరెళ్ళనరసింహ చారి, మదూరి చంద్రశేఖరరావు, తూటి మురళీధర్, ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎండాకాలం దృష్ట్యా గ్రామంలో నీటి సమస్యలు రాకుండా చూడాలి

### రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఎండాకాలం దృష్ట్యా గ్రామంలో నీటి సమస్యలు రాకుండా చూడాలి ఆని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ పంచాయతీ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గ్రామంలోని గ్రౌండ్ వాటర్ తగ్గిపోవడం వలన గ్రామంలో ప్రజల రోజువారీ అవసరాల కోసం నీటి ఎద్దడి ఏర్పడుతున్న సందర్భంగా నీరు వృథా కాకుండా ఉండేందుకు ఆక్కడక్కడ ఉన్న లీకేజీలను గుర్తించి వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా వచ్చే నీటిని కూడా ప్రజల అవసరాలకనుగుణంగా వాడుకుని గ్రామంలో నీటి సమస్యలు రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిట్టగొని మల్లేష్, జిట్టగొని పరమేష్, గాదె నర్సింహ, వాటర్ మెన్ శంకరయ్య పాల్గొన్నారు.

సూర్య



# అక్షర వ్యవసాయంలో పినాకిల్ విద్యార్థులు



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా శనివారం పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమతోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అక్షరాలు నేర్పడం అంటే పకలబలపమే కాదు బొమ్మలు, నాట్యం ద్వారా బోధన చేశారు. మన పిల్లల పట్ల మన గొప్ప కర్తవ్యం మొదట వారిని ప్రేమించడం, రెండవది వారికి నేర్పించడం మన పిల్లలకు తమను తాము పరిపాలించుకునే జ్ఞానం మరియు సాధనాలను కలిగి ఉండేలా వారికి సమర్థవంతంగా నేర్పించడం అని జిజ్ఞాస కలిగించారు. అలాగే కొందరు విద్యార్థులు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులుగా పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ మదార్ మాట్లాడుతూ రాజకీయాలు అంటే ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవడమే అని, అవి సమాజంలోని సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తాయని విద్యా సంస్థలు కేవలం విజ్ఞానాన్ని అందించే కేంద్రాలు కాదు అవి బహిరంగ చర్చ, విమర్శ, హేవాలపై పోటీపడే కేంద్రాలుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , పుర ప్రముఖులు త ల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో వ్యక్తిగత ఇష్టా రాజ్యాలు ఉండవు

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ సూచనలతో మండల పార్టీ నడుస్తుంది

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి

24మునగాల,మేజర్‌న్యూస్:కాంగ్రెస్ పార్టీ లో వ్యక్తిగత ఇష్టా రాజ్యాలు ఉండవని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం మునగాల మండల కేంద్రం లో విలేఖరుల సమావేశం లో మాట్లాడారు.రేపాల గ్రామం లో కాంగ్రెస్ పార్టి గ్రామ శాఖ అధ్యక్షుని విషయం లో కొంత మంది కార్యకర్తలను ప్రొత్సహించి నూతన కార్యకర్త లను ప్రొత్సహించి నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షున్ని గా ఎన్నుకోవడం జరిగిందని ఈ విషయం మండల పార్టీ దృష్టికి రావడం తో పార్టీ క్యాడర్ లో గందర గోళం జరుగుతుందని ఇటివంటి విషయాలను మండల పార్టీ ఖండిస్తుందన్నారు.తమకు తెలియ కుండా గ్రామ శాఖలను ఎన్నుకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రేపాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా వరికెల రమేష్ కు పూర్తి భాధ్యతలు మండల పార్టీ సూచించిదని ఇటువంటి ఏక పక్ష నిర్ణయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# స్వపరిపాలన దినోత్సవం



నేరుడుచర్ల మేజర్ న్యూస్ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరెడుచర్ల నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాలుగా అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వేషాధారణలతో పాత్రలు పోషిస్తూ ఆనందోత్సాహాలతో ఒకరోజు పరిపాలకులుగా నటించి మెప్పించారు. ప్రధానోపాధ్యాయులుగా ఐ చక్రవర్తి సీఎంగా ఎస్ డి యూనస్ కలెక్టర్‌గా ఎస్ కె సైదాబి, ఎమ్మెల్యే డి భరత్, ఎంఈఓ ఎస్ సంజన, మున్సిపల్ చైర్మన్ బి అనిత, జాయింట్ కలెక్టర్ ఎమ్ అమృత, ఎండిఓపి రేవతి, తహసిల్దార్ శ్రీలక్ష్మి, ఎస్సై ఆర్ అంజి కౌన్సిలర్ లోకేశ్, మేకల మణికర్ణిక పాత్రలు పోషించి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, వై సరస కుమారి, పి పద్మావతి ఎం సైదులు, రషీద్ ఆర్ శౌరి, కె. వెంకటేశ్వర్ రావు, ఏ అన్నపూర్ణ ఎన్ నరసింహరావు పి విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నేరెడుచర్ల పోలీస్ స్టేషన్‌కు ఇంటర్ ప్రశ్నాపత్రాలు



నేరెడుచర్ల మేజర్ న్యూస్ః ఈ నెల 28 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం సూర్యాపేట జిల్లా నేరెడుచర్ల పోలీస్ స్టేషన్‌కు ఇంటర్ ప్రశ్నా పత్రాలను అధికారులు కట్టుదిట్టమైన భద్రతా నడుమలన తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నేరెడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇఇసి మెంబర్ లక్ష్మయ్య మండలానికి సంబంధించి ప్యాక్ చేసిన ప్రశ్న పత్రాలను పరిశీలించి పోలీసుల ఆశ్వర్యంలో ప్రశ్న పత్రాలను ట్రంక్ పెట్టెలలో పోలీస్ స్టేషన్ లాకర్లలో భద్రపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీఝక్ష ప్రశ్న పత్రాల ను జాగ్రత్తగా భద్రపరిచామన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ మాధవి, డిపార్మెంట్ ఆఫీసర్ వీరయ్య, సూర్యాపేట జిల్లా జూనియల్ కాలేజ్ లెక్చరర్, రూట్ ఆఫీసర్ డా సతీష్ ఉపేంద్ర శ్రీను పోలీసులు పాల్గొన్నారు.

***తిరుమలగిరి మున్సిపాలిటి :*** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28వ తేది నుండి ప్రారంభం కానున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ మోడల్ కాలేజ్, తిరుమల సహకార జూనియర్ కాలేజ్‌లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. తెలంగాణ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 256 మంది, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 248 మంది కాగా తిరుమల సహకార జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 194 మంది, ద్వితీయ సంవత్సం మొత్తం విద్యార్థులు 192 మంది హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన ప్రశ్న పత్రాలు తేది 24-02-2024 న స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయని కస్టోడియన్ చీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు వేముల బాలరాజు, సిహెచ్ లింగం, డిపార్టమెంటల్ ఆఫీసర్స్ రమేష్, అశోక్, హయగ్రీవామూర్తి, సుధాకర్, భిక్షం కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం

## అధ్యక్షుడు పోలవరం సంతోష్




తుంగతుర్తి, మేజర్ న్యూస్ : ఈనెల 26న ప్రభుత్వ ఉద్యో గులకు, పెన్ష నర్లకు, జర్న లిస్టులకు ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తుంగతుర్తి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు పోలవరం సంతోష్ తెలిపినారు. శనివారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘ భవనంలో స్థానిక విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ ఈనెల 26 అనగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి యూనిట్ ద్వారా ఉచిత సేవలు అందివ్వడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి హైదరాబాదుకు తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరుగుతుందని అన్నారు. కంటి ఇబ్బందులు ఉన్న వారిని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.

# ఎమ్మెల్యే కుంభంను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రవేట్ కార్యక్ర మానికి విచ్చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువా తో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, లవణం సాయి, కేశవదాసు ఉదయ్, మోటే క్రాంతి కుమార్, జమ్మి రంజిత్ కుమార్, మోటి అనిల్, ఎండి రిజ్వాన్, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు సత్వరమే న్యాయం చేయాలి

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే







కోదాడ, మేజర్‌న్యూస్ : సామాన్యులకు సత్వరమే న్యాయం చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే అన్నారు. కోదాడ కోర్టులో సబ్–కోర్టు అధనపు జూనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ప్రారంభోత్సవంతో పాటు కోదాడ కోర్టు భవనానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. వివాహ సంబంధాల వివాదాలతో న్యాయం కోసం వస్తున్న మహిళలను పదే పదే కోర్టులకు తిప్పకుండా సత్వర న్యాయం చేయాలన్నారు. న్యాయవాదులు వృత్తి నైపుణ్యం పెంచుకొని వృత్తికి వన్నె తేవాలని కోరారు. నూతన భవన నిర్మాణం కాల యాపన చేయకుండా త్వరితగతిన పూర్తికావాలని ఆకాంక్షించారు. నాలు గు దశాబ్దాలుగా వృత్తిలో రాణిస్తున్న సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణమూర్తిలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా సన్మానించారు. జిల్లా జడ్జి రాంగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, హైకోర్టు పబ్లిక్ ప్రాసి క్యూటర్ పల్లె నాగేశ్వరరావు, కొల్లి సత్య నారాయణ, కోదాడ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, బార్ అసోసియేషన్ న్యాయవాదులు నాగార్జున, గాలి శ్రీనివాస్ నాయు డు, సాధు శరత్ బాబు, సీతారామరాజు, పాష, రాజు, డీఎస్పీ రవి, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో పార్లమెంటు పరిధిలో హోట్టాహసంగా ముగిసిన క్రికెట్ పోటీలు

- వరల్డ్ హిందూ లైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు
- కెలో ఇండియా, కెల్లో తెలంగాణ జితో నల్గొండ నినాదంతో ఉత్సవాలు
- ఫైనల్‌లో విజేతగా నిలిచిన వేణు లెవెన్ టీ
- చీఫ్ గెస్ట్‌గా వరల్డ్ హిందూ లైన్స్ ఫౌండర్, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్, గెస్ట్ ఆఫ్ హానర్ గా మన్మధ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఫైనల్ మ్యాచ్‌లో వేణు లెవెన్ టీమ్ గెలిచింది. నరప్ టీం కింగ్స్ లెవెన్ టీంగా నిలిచింది. మేకల అభినవ స్టేడియంలో కేలో తెలంగాణ వరల్డ్ హిందూ లైన్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వరల్డ్ హిందూ లైన్స్ వ్యవస్థాపకులు, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్, బిజెపి రాష్ట్ర కో కన్వీనర్ మన్మధ రెడ్డి, పలువురు సీనియర్ బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ మాట్లాడుతూ కెలో ఇండియా, కెల్లో తెలంగాణ జితో నల్గొండ నల్గొండ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్లో గెలిచిన టీంకి శుభాకాంక్షలు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. నల్గొండ పార్లమెంట్ యువత కోసం 38 మండలాలు నుంచి 16 క్రికెట్ టీంలో ఈ పోటీల్లో పాల్గొన్నాయి అని అన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం యువతకి చదువుతోపాటు క్రీడల్లో కూడా పోటీ తత్వం పెంచాలని లక్ష్యంతోని మా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. వారి సూచనల పై ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. క్రికెట్‌తో పాటు ఇతర ఆటలు ప్రోత్సాహానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ ఎంపీ రాజ్యసభ మెంబర్ పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్‌కి లక్ష్మణ్ కూడా ప్రోత్సహికరం ఇచ్చారని అన్నారు.


## తిరుమలనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన పాండు రంగారెడ్డి



తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ ః నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం తూటిపేడ తండ గ్రామ పంచాయతీ పరిధిలో గల కోనేటి పురం తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి ఆహ్వానం మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం హాజరై ప్రతేక పూజలు నిర్వహించారు. శ్రీ పద్మావతి సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం శ్రీరాయప్రోలు మురళీచే అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ చుట్టూ ఆహ్లాదకరమైన ప్రకృతి నడుమ తతిరుమలనాథ స్వామి దర్శనం చేసుకోవడం అనేది ఎంతో అనుభూతి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, షేక్ ముస్తాఫ, మండల పశువైద్యాధికారి కేశవ్ అజ్మీర, అంగోత్ బాలు నాయక్ అంగోత్ పాండు నాయక్, సంజీవరెడ్డి, రిక్కల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, గౌరు శ్రీనాథ్, వెంకట్, ఆంగుతు సురేష్, దేపావత్ శ్రీను నాయక్, వంగా భాసక్కర్‌రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి, సతీష్, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి , సెక్రటరీ రామకృష్ణా రెడ్డి, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగుర్జనా రెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, పాతనబోయిన కోటేష్, ఇస్రం ప్రశాంత్, మల్లిఖార్జున చారి, రమేష్ చారి, బ్రహ్మం తదతరులు పాల్గొన్నారు.

## పాతగుట్టలో పూర్ణాహుతి, చక్రస్నాన ఘట్టం





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయమైన శ్రీ పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఉదయం శనివారం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయ కొనేరులో స్వామివారి చక్రస్నాన ఘట్టం వైభవంగా జరిగింది. ఆలయ కొనేరులో స్వామి అమ్మవార్ల చక్రస్నాన మహాఘట్టంను కన్నులపండువగా అర్చకులు నిర్వహించారు. చక్రస్నాన మహాఘట్టానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తరించారు. పుష్కరిణిలో లక్ష్మీసమేతుడైన యాదాద్రీశుడు స్నానమాచరిస్తున్న సమయంలో భక్తుల జయజయ హర్షధ్వానాల మధ్య మార్మోగింది. “యాదాద్రి వాసా, యాదగిరీశా, గోవిందా గోవిందా” అంటూ భక్తుల యాదాద్రి కొండ పెక్కటిల్లింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, అనువంశిక ధర్మకర్త, ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.



## నల్గొండ పార్లమెంటు పరిధిలో హోట్టాహసంగా సెపక్ తక్రా పోటీలు

**సెపక్ తక్రా పోటీలను ప్రారంభించిన వరల్డ్ హిందూ లైన్స్ ఫౌండర్, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్**

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలో హోట్టాహసంగా సెపక్ తక్రా పోటీలో ప్రారంభమయ్యాయి. ఎన్.జి స్టేడియంలో కేలో తెలంగాణ వరల్డ్ హిందూ లైన్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంటు స్థాయి సపక్ తక్రా క్రీడలు శనివారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడోత్సవాలను వరల్డ్ హిందూ లైన్స్ వ్యవస్థాపకులు, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా పది జిల్లాల నుంచి క్రీడాకారులు వచ్చారు. 250కి పైగా సెపక్ తక్రా క్రీడాకారులు వచ్చారు. జూనియర్ సబ్ జూనియర్ సెపక్ తక్రా క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ మీడియాతో మాట్లాడుతూ కెలో ఇండియా, కెల్లో తెలంగాణ జితో నల్గొండ నల్గొండ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం యువతకి చదువుతోపాటు క్రీడల్లో కూడా పోటీ తత్వం పెంచాలని లక్ష్యంతోని మా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు, వారి సూచనలపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. క్రికెట్‌తో పాటు ఇతర ఆటలు ప్రోత్సాహానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ ఎంపీ రాజ్యసభ మెంబర్ పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ కి లక్ష్మణ్ గారు కూడా ప్రోత్సహికరం ఇచ్చారని అన్నారు. ఇన్ని టీములు పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది అని, క్రీడలతో పాటు మేము హెల్త్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు ఇంకా సేవా కార్యక్రమాలు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా కరుణాకర్ రెడ్డి, ఎస్ అర్ ప్రేమ్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డీ వైఫ్ ప్రెసిడెంట్, జితేందర్ నాథ్, ఉపేంద్ర, మల్లేష్, జగన్నాతా స్వామి పాల్గొన్నారు.

## కైరలి ప్రైవేటు పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

**– టిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : కైరలీ ప్రైవేటు పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి అని టిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మండలం లోని ఉకోండి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ స్వామి కూరురుడు వైశ్యనందన్ యూకేజి, కూతురు యశ్వీక ఎల్‌కెజి, కైరలి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. ఫీజు కట్టలేదు అని గురువారం సాయంత్రం వరకు పిల్లలను స్కూల్ నుంచి ఇంటికి పంపించకుండా క్లాస్ రూంలో నిర్బందించినారు. సాయంత్రం పిల్లలు ఇంటికి రాలేదని తల్లి స్వాతి స్కూలుకు వెళ్ళగా అక్కడ పిల్లలను చూసి అవాక్కు గురై కరస్పాండెంట్ జోసఫ్ ను ప్రశ్నించగా ఫీజు కట్టలేనందున నిర్బంధించము అని చెప్పడంతో నిలదియడంతో మహిళ అని చూడకుండా కైరలి స్కూల్ కరస్పాండెంట్ జోసఫ్ స్వాతిపై చేయి చేసుకోవడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. ఇది విద్య వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని వెంటనే జిల్లా విద్యాధికారి పూర్తి స్థాయి విచారణ జరిపి జోసఫ్ పై కఠిన చర్యలు తీసుకోని కైరళి పాఠశాల గుర్తింపు రద్దు చేసి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేని ఎడల విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుంది ఆని తెలిపారు.

సూర్య



# వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆర్తి కేశవులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మండల పరిధిలోని దుపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్తి కేశవులు శుక్రవారం నియమి తులయ్యారు. మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి అనుచరునిగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావుకు సలహాదారునిగా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన ఆర్తి కేశవులు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులవడంతో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతు కూలీలు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# చీదెళ్లలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా శనివారం ప్రారంభమై 29 వరకు వైభవంగా నిర్వహించనున్న జాతర కార్యక్రమంలో భాగంగా శనివారం సుందరంగా అలంకరించిన దేవతామూర్తుల విగ్రహాలను గ్రామంలోని తంగళ్ళపల్లి పాండయ్య ఇంటిలో అలంకరణ అనంతరం గ్రామ పురవీధులలో భాజాభజంత్రీలు, కోలాటాలు, చప్పట్లతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి మాట్లాడుతూ జాతరలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవతామూర్తుల కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతారెడ్డి, దేవాలయ అర్చకులు బాదరబోయిన గోపయ్య, బిజీగా గోపి, దేశగాని రాజీవ్ గాంధీ, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోనే అతి ప్రసిద్దిగాంచిన మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సూచించారు. ఆర్‌డీఓ అమరేందర్ అధ్యక్షతన మార్చి 4,5,6 న నిర్వహించే బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద శనివారం జాతర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జాతర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. 3 రోజుల పాటు జాతర జరనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను నుండి సుమారు 2లక్షలకు పైగా భక్తులు రానున్నట్లు తెలిపారు. గతం కంటే ఘనంగా, గొప్పగా జాతర జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ్య పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా త్రాగునీరు సరిపోనున్నట్లు, సరిపడు అదనంగా త్రాగునీరు నిల్వ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. గ్రామ శివారులో పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. అదేవిధంగా జాతరలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు పర్యావేక్షణలో ఉండాలని అన్నారు. జాతరను పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు, అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, ఈఓ నరేందర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ సందిగారి బస్వయ్య, . దర్మకర్తలు నడికుడి వెంకటేష్,అలేటి బలరాంరావు, ఆల్వా గోపాల్ రెడ్డి, వంటల శ్రీశైలం, బుర్రి శివలింగం, గోరికంటి సుజాత, రాంసింగ్, నాయకులు ఆలయ మాజీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాస్‌రావు,అల్వా వీరా రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,గడ్డం బాల్ రెడ్డి, చెరుకు అచ్చయ్య గౌడ్, చెరుకు బాల్‌రాజ్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు అలేటి రాంకొండల్, మాజీ ఎంపీటీసీ బొమ్మగొని బస్వయ్య గౌడ్, యాదిరెడ్డి, నడికుడి మల్లేష్, బుర్రి బిక్షపతి గౌడ్, జమ్మిగారి జనార్ధన్, వీరు నాయక్, సతీష్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు తొమ్మిది స్థానాలు కేటాయించాలి

## జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు జనాభా దామాషా ప్రకారం బీసీలకు తొమ్మిది స్థానాలు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. ఏళ్ల తరబడిగా రాజకీయ పార్టీలు బీసీలను ఓటు వేసే యంత్రాలు వాడుకుంటున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానం ప్రవేశ పెట్టడం హర్షణీయమన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెడ్డి సామాజికవర్గ నేతల ఆధిపత్యం ఎక్కువైందని విమర్శించారు. భువనగిరి లోక్ సభ స్థానాన్ని బీసీ కేటాయించకంటే ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి, నాయకులు పేరపు రాములు, అక్కినపల్లి వెంకటరత్నం, గుండు జ్యోతి, గుజ్జ బలరాం, బొజ్జ సాంబేష్, గుండు నర్సింహా గౌడ్, పర్వతాలు, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# గోడకండ్లలో దోమలు స్వైర విహారం

## పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని గోడకండ్ల గ్రామంలోని మరియు విటి.నగర్‌లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే కలుగజేసుకుని పందులను ఊరికి దూరంగా పంపాలని గ్రామస్తులు, వ్యాపారస్తులు కోరుతున్నారు. అదేవిధంగా మాల్ వెంకటేశ్వరనగర్ దినదిన వ్యాపారం వృద్ధి చెందడంతో సుమారు పదివేల జనాభాతో కలకలాడుతున్నారు. వచ్చి పోయేవారు సుమారు 30 వేల మంది ఉంటారు. దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ గ్రామపంచాయతీ దగ్గర లేదు. గ్రామ మొత్తం వార్డుల సంఖ్య 14, దీని ఆసరా చేసుకుని నాన్ వెజ్ వ్యాపారం జోరుగా సాగుతున్నది. ఇండ్ల మధ్యల చికెన్ సెంటర్లు, మటన్ సెంటర్లు, ఎద్దుల కూరలు అమ్మడంతో దాంతోపాటు, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండడంతో, ప్రజలు విష జ్వరాలపాటున పడుతున్నారు. దోమల బారిన పడి ఎంతోమంది హాస్పిటల్లో చేరుతున్నారు. గత కొన్ని నెలలుగా బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో అపరిశుభ్రత వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దీనిపై వెంటనే పంచాయతీ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ కలుగజేసుకోవాలని గోడకొండ్ల గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా సాగర్ హైవే పైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే. బాలునాయకుని కోరుతున్నారు. పదో వార్డులో సమస్య తీవ్రంగా ఉందని వ్యాపారస్తులు తడకమల్ల లక్ష్మణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన మాల మహానాడు జిల్లా నాయకులు

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం పైలాన్ కాలనీ సిఆర్పిఎఫ్ రిటైర్డ్ ఏఎస్ఐ గండమాల విజయ్ రావు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించిన నల్గొండ జిల్లా మాల మహానాడు నాయకులు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నామ లింగయ్య, రాజేష్, కోటేశ్వరరావు, జిల్లా నాయకులు మోటమారి వెంకటేశ్వర్లు, రువ్వా వెంకట్, కొలుకులపల్లి వెంకన్న, యువ నాయకుడు నామ సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

